Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 | సంచిక : 243 | 23 బుధవారం, అక్టోబర్ 2024 | పేజీలు :08 | వెల: రూ. 3.00

# రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

## రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబర్22**

**(తెలంగాణ సమాజం):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు. 2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును



ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

## బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్22**

**(తెలంగాణ సమాజం):**

ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు.







## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

కెటిఆర్ ఇఆర్సి

వద్దకు వెళ్లడం జోక్

ఫోన్ ట్యాపింగ్‌లో

బండారం బయటకపడక తప్పదు

మంత్రి కోమటిరెడ్డి

వెంకట్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్22**

**(తెలంగాణ సమాజం):**

పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

### అమిత్‌షాకు

## శుభాకాంక్షల వెల్లువ

62వ ఏట అడుగిడిన హోంమంత్రి

మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు

**న్యూఢిల్లీ,అక్టోబర్22(తెలంగాణ సమాజం):**

బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కొ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్టీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు.




### సవాళ్ల సమయంలోనూ

# అభివృద్ధి బాట




- నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న
- భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

## వంగవీటి రాధాకు లోకేశ్ పరామర్శ



**అమరావతి,అక్టోబర్22(తెలంగాణ సమాజం):**

మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురయ్యారు. అయితే మంగళవారం వంగవీటి రాధాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురైన రాధాకృష్ణ కోలుకుంటున్నారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని మంత్రి లోకేష్ విజయవాడకు చేరుకున్నారు. తాడేపల్లి మండలం ప్రాతూరులోని వంగవీటి రాధాకృష్ణ ఇంటికి వెళ్లి లోకేష్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని నారా లోకేష్ ఆకాంక్షించారు.




## కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా

కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారు

మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్22(తెలంగాణ సమాజం):**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో...

తెలంగాణ సమాజం

## సంపాదకీయం

# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్పు..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో

మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ,అక్టోబర్22

(తెలంగాణ సమాజం):

ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్ఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది.కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితువుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేసీఆర్ హయాంలో హక్కులను కాలరాశారని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

మొదటి పేజీ తరువాయి

3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్‌ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్‌ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అనినారు.

# కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ చిన్న పిల్లల్లా మాట్లాడుతున్నారని... కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. సీఎం ఏం చేసినా దాన్ని చెడుగా కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోందన్నారు. కేటీఆర్ బాయిలర్ కోడి. మేము నాటు కోడి. కేటీఆర్‌ను కేసీఆర్ నాజూగ్గా పెంచారు. అయ్య పేరుతో రేవంత్ రెడ్డి సీఎం కాలేదు. ధక్కాముక్కీలు తిని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కేటీఆర్ రాజకీయం నేర్చుకోవాలంటే రేవంత్ రెడ్డి దగ్గరకి పోయి క్లాస్‌లు తీసుకోవాలని అంటూ హితవుపలికారు. దామగుండం 360 మీటర్ల ఎత్తు ఉండి.. అక్కడ నుంచి సిగ్నల్స్ పంపడానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో పాటు అనేక సానుకూలతలు ఉండటంతో అక్కడ రాడార్ ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎత్తు ఉంది కాబట్టి మనం సేఫ్ అన్నారు. బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యిందని విరుచుకుపడ్డారు. కేటీఆర్ నంబర్ వన్ బేవకూఫ్ అంటూ విమర్శించారు. ఈ దేశంలో రాష్ట్రపతి ఢిల్లీ తరువాత వచ్చి నివసించేది హైదరాబాద్ అన్నారు. దేశ రక్షణ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సీఎం ఇంప్లిమెంట్ చేశారన్నారు. దామగుండంలో రాడార్‌కు జీవో ఇచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా.. అసెంబ్లీలో ఓడించినా బుద్ధి రాలేదంటూ మండిపడ్డారు. కేంద్ర మంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిధులు తెచ్చారని ప్రశ్నించారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి దారుణ హత్య

## హత్యకు నిరసనగా అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నా

## హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

జగిత్యాల,అక్టోబర్22

(తెలంగాణ సమాజం):

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి (58) దారుణహత్యకు గురయ్యారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సంతోష్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలపాలైన గంగారెడ్డిని స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ హత్యకు నిరసనగా జగిత్యాల పాతబస్టాండ్ వద్ద తన అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులకు రక్షణ లేనప్పుడు తామెందుకని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. జగిత్యాలలో భారాస ప్రభుత్వమా అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మారు గంగారెడ్డి (55) హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అనుచరుడి హత్యపై జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. హత్యకు నిరసనగా ఆస్పత్రి వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా... మారు గంగారెడ్డి హత్యపై ఎమ్మెల్యే సంజయ్ ఆరా తీశారు. జగిత్యాల ఎస్పీకి ఎమ్మెల్యే ఫోన్ చేసి హత్య గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి అంటూ ఎస్పీకి ఎమ్మెల్యే సంజయ్ ఆదేశించారు.

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణం కొమరం భీం జయంతి!!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 23**

అడవి బిడ్డల హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన, తెలంగాణ సాయుధపోరాట యోధుడు కొమరం భీం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. ఈ రోజు కొమరం భీం జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ "ముడా" చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంత్రులకు ఆహ్వానం!!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 23**

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, నూతన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ రేపు జరిగే మహబూబ్ నగర్ "ముడా" చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, గారిని, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని, రొడ్లు భవనాలు శాఖామంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని ఆహ్వానించారు. ఈసందర్భంగా ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ కు మంత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు ఉన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్

**పరిగి అక్టోబర్ 23 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేద పండితులు వేదాశ్వీరచనం,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతు ముదిరాజ్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ , రాజ్ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు





## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత ఎమ్మెల్యే టిఆర్ ఆర్

**పరిగి అక్టోబర్ 23 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోఅనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన పరిగి మండలం బర్కత్ పల్లి గ్రామానికి చెందిన బలగ సౌందర్యం %ణ/శీ% బలగ బాలయ్య కి 60వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి బర్కత్ పల్లి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మల్టీపర్పస్ వర్కర్స్ కు పూర్తయిన శిక్షణ కార్యక్రమం

**నెక్కొండ అక్టోబర్22 తెలంగాణ సమాజం**

నెక్కొండ మండల కేంద్రంలో మండలంలోని ప్రతి గ్రామాలో ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్ కి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య, మరియు నీటి వసతులను ప్రతి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ శిక్షణ కార్యక్రమం మండలం లో గత నాలగు రోజులుగా జరిగింది, గ్రామ మంచినీటి సహాయకులు మోటార్ తదితర బాధ్యతమైన పనులను గత నాలుగు రోజులుగా ఎం పీ డీ వో కార్యాలయం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలో మిషన్ భగీరథ మోటార్ రిపేరు పైన శిక్షణ పూర్తి కావడంతో సర్టిఫికెట్లు అందజేస్తున్న నెక్కొండ ఎంపీడీవో సునీల్ కుమార్,మిషన్ భగీరథ డి,ఇ, అజహర్ సయ్యద్ ఎం,రాజేష్, ఐ, వంశీ మరియు గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ భూక్యా నరేష్, వంగల శ్రీనివాస్, గజ్జల శివరాజు, పిట్టల రాజ్ కుమార్,మోహన్, యకాచారి మరియు తదితరులు మిషన్ భగీరథ హెల్పర్ అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.




## మీ దళిత బిడ్డగా సమస్యల్లో తోడుంటాను - మున్సిపల్ కార్మికులతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా పలకరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్.

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 22.**

నియోజకవర్గంలోని మున్సిపల్ కార్మికులు పగలు రేయి శ్రమించి పట్టణ పారిశుధ్య నిర్వహణలో తమ వంతు కృషి చేస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ అన్నారు.సోమవారం నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న మున్సిపల్ కార్మికులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ టి తాగుతూ ఆత్మీయంగా పలకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మీ దళితవాడలో పుట్టి పెరిగిన దళిత బిడ్డను అని మీకు పెద్దన్న గా అప్పుడిగా తోడుంటానని అన్నారు.దేవుడి దయతో మీ అందరి ఆశీస్సులతో నాకు ఇంతటి గుర్తింపు రావడం పనిచేస్తున్నానని జరిగిందని దైద రవీందర్ చెప్పుకొచ్చారు.ఏది ఏమైనా ప్రభుత్వం పక్షాన అందరికీ మంచి చేయాలని అంకితభావంతో పనిచేస్తున్నానని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ అన్నారు.





## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతుల నిర్వహణ.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 22.**

పరిశుభ్రమైన త్రాగునీరు ప్రజలకు అందించేందుకు నీటి వినియోగంలో వృధాను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామని డి ఈ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం దామరచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈ వెంకటరెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా వినియోగంలో నీటి వృధాను అరికట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించే విధంగా సిబ్బంది పని చేయాలని అన్నారు.అలాగే పైప్ లైన్ లీకేజీ గేట్ వాల్ మరమ్మత్తులు తదితర పనుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా త్రాగునీటి సరఫరాలో అవాంతరాలు కలగకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జివిఎస్ మూర్తి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ఏఈ చిన్ని నాయక్ దినేష్ సింధు సుష్మిత ల్యాబ్ సిబ్బంది ఎమ్మెస్ హెల్పర్స్ గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ భూములను కబ్జా చేసుకొని ప్లాట్లుగా మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం- మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి.

**మిర్యాలగూడ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 22.**




గత ప్రభుత్వంలో కొందరు అధికార దాహంతో ఏకంగా ప్రభుత్వ భూములను కబ్జాలు చేసుకుని అక్రమ దందాలు చేశారని మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి ఆరోపించారు.సోమవారం గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా భూధందా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే కొందరు నాయకులు దామరచర్ల మిర్యాలగూడ టౌన్ పరిధిలోనే ఇందిరమ్మ కాలనీ అసైన్డ్ భూములను ప్లాట్లుగా మార్చుకొని ఏకంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని ఆరోపించారు. అలాగే నియోజకవర్గంలోనే వివిధ మండలాల్లో ఉన్న అసైన్డ్ భూములను సైతం తమ కంటి సైగతో గత నాయకులు కబ్జాల పర్వం కొనసాగించారని అట్టి వారిపై తప్పక చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను కోరారు.




## దామరచర్ల మండలంలో వెలుగు చూసిన భూ కుంభకోణం

**10కోట్ల విలువ చేసే 23 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ గత ప్రభుత్వం లో ఉన్న అధికారులు,నాయకుల మీద ఆరోపణలతో బయటపడ్డ భూ దందా**

**మిర్యాలగూడ తెలంగాణ సమాజం ప్రతినిధి:**

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం యాదాద్రి పవర్ ప్లాంట్ సమీపంలోని బారి భూ కుంభకోణం బయటపడింది 10 కోట్ల విలువైన సీలింగ్ భూములను కాజేశారని అప్పటి అధికార పార్టీ లో ఉన్న నాయకులపై ,అధికారుల మీద ఆరోపణలు రావడంతో తాజా విచారణలో అక్రమమని తేలడంతో రిజిస్ట్రేషన్లు క్యాన్సిల్ చేసిన ప్రస్తుత అధికారులు

ఈ భూకుంభకోణం లో మాజీ ఎమ్మెల్యే బినామీలుగా చెప్పుకునే అనుచరుల పేరిట గత ప్రభుత్వం లో 23 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసిన రెవిన్యూ అధికారులుయాదాద్రి పవర్ ప్లాంట్ సమీపంలో కొత్తపల్లి శివారులోని 66,67 సర్వే నెంబర్ల లో ఉన్న సీలింగ్ ల్యాండ్ ని అప్పటి అధికార పార్టీ నాయకులతో మిలాఖత్ అయ్యి గుట్టు చప్పుడు కాకుండా 23ఎకరాలు నలుగురు వ్యకులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు వారిని బినామీలుగా పెట్టి అప్పటి ఎమ్మెల్యే ఈ అక్రమ తంతు నిర్వహించినట్లు ప్రజల నుండి వ్యక్తమవుతున్న ఆరోపణలు కొద్దిరోజులుగా ఫిర్యాదులు అందడంతో విచారణ జరిపి రిజిస్ట్రేషన్ ని ప్రస్తుత తహసిల్దార్ రద్దు చేసినట్లు తెలిపారుభూములు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణకు కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం





# చంద్రబాబుది ఎప్పుడూ ముందు చూపే

భవిష్యత్ గురించే
ఆయన ఆలోచనలు
1995లోనే విజన్ 20
గురించి చెప్పారు
ఆనాడు బాబు కృషి
వల్లనే హైదరాబాద్ అభివృద్ధి
ఇవాళ డ్రోన్ టెక్నాలజీ
గురించి ఆలోచన చేస్తున్నారు
టెక్నాలజీ అభివృద్ధిపై
బాబు ఎప్పుడూ విజినరీయే
డ్రోన్ సమ్మిట్‌లో
కేంద్రమంత్రి రామ్మోమన్ పొగడ్తలు

**అమరావతి,అక్టోబర్ 22**

**(తెలంగాణ సమాజం):**

సీఎం చంద్రబాబు ఎప్పుడూ కొత్త కొత్త ఆలోచనలు చేస్తుంటారని, భవిష్యత్ ఎలా ఉంటుందో ముందే ఊహిస్తారని డ్రోన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. యువతతో పోటీపడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుంటారు. దేశాభివృద్ధికి ఎప్పుడూ ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. దేశంలో మొదటిసారి డ్రోన్ సమ్మిట్ ఢిల్లీ బయట జరుగుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. నేను మంత్రిని అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. అయితే ఏపీ ముఖ్యమంత్రి మాత్రం ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం అందుకు భిన్నమని అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. అందుకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాటే నిదర్శనమని అన్నారు. ఇంత మంచి వాతావరణంలో డ్రోన్ సమ్మిట్ కోసం ఏర్పాటు చేయడం పట్ల ఏపీ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ భవిష్యత్తును విజన్ చేసి విజన్ 2020 గురించి ఆలోచించారని.. 1996 నాడే ఆయన 2020 గురించి ఆలోచించారని తెలిపారు. వచ్చే ఎన్నికల గురించి చంద్రబాబు ఆలోచించరని.. భవిష్యత్తును ఊహిస్తారని చెప్పారు. అందుకే హైదరాబాద్ అన్ని రంగంగాల్లో నేడు అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో అలాగే ఇప్పుడు అదే జీల్‌తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మినిస్ట్రీలో ఒక యువకుడికి అవకాశం ఇవ్వాలని భావించి.. తనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు. డ్రోన్ నెట్‌వర్క్‌లో ఎంతో పొటన్షియల్ ఉందని ఆయన గుర్తించారన్నారు. విజయవాడలో వరదల సమయంలో డ్రోన్‌లను సహాయ కార్యక్రమాలకు, ఫుడ్ సప్లైకి వాడారన్నారు. డ్రోన్ ద్వారా ఆహారం, పాలు, మందులు అందించారని తెలిపారు. డ్రోన్‌లను ఇలా వాడడాన్ని ప్రధాని మోడీ కూడా చూసి ఆనందించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇండియాను ప్రపంచంలోనే గొప్ప పొజిషన్‌లో నిలిపారని కొనియాడారు. ఇండియాను చూసి నేర్చుకోవాలని వివిధ దేశాల నాయకులు అనుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా సివిల్ ఏవియేషన్‌లో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చిందన్నారు. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తారన్నారు. ఈ డ్రోన్ సెక్టర్‌లో ఇక్కడి వారు ముందుకు రావాలని.. నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అందుకే డ్రోన్ రూల్స్ 2021ను చాలా సరళతరం చేశామని వెల్లడించారు. దీనికి అదనంగా డ్రోన్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నామని.. డ్రోన్ ఇండస్ట్రీపై మరింత రీసెర్చ్ జరగాలనేది తమ అభిమతమన్నారు. 26,500 డ్రోన్‌లు రిజిస్టర్ అయి ఉంటే ప్రధాని దాన్ని లక్షకు చేర్చాలని చెప్పారన్నారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోందన్నారు. ఏపీ ఇప్పుడు డ్రోన్ పాలసీని రూపొందిస్తోందని.. అందరితో మాట్లాడి దాన్ని రూపొందించడంతో ఇదే బెస్ట్ పాలసీ అవుతుందని స్పష్టం చేశారు. 6000 మంది కంటే ఎక్కువ మంది ఈ ఈవెంట్‌లో పాల్గొనాలని ఉత్సాహం చూపారన్నారు. ఇండియాలోనే కాదు ప్రపంచానికే ఏపీ డ్రోన్ హబ్‌గా మారాలని కోరుతున్నానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్మోహన్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 22.**

దేశ సంక్షేమం కోసం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి మోడీ అనేక పథకాలు ఏర్పాటు చేశారని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్మోహన్ అన్నారు.సోమవారం బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం ను  ను మండలంలోని తాళ్ల వీరప్ప గూడెం గ్రామంలో ఓబీసీ మోర్చా చిలుకూరు సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్మోహన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం యాట్రిక్ సాధించిందని అలాగే అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతుందని అన్నారు. గ్రామాల్లోని యువత ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వ నమోదు  కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా కార్యదర్శి కూరాకుల రవీందర్ మండల అధ్యక్షుడు ఓబీసీ పెండెం సైదులు బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోదల కృష్ణంరాజు మందాది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏరుపాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్.

## ఈనెల25నరాష్ట్రగవర్నర్.జిల్లాలోపర్యటనకుసిద్ధమవ్వాలి..

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ





**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 22**

రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టరఈ నెల 25న జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటిస్తారని, పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర స్థాయిలో భారత రాష్ట్రపతి ప్రతినిధి అని, ప్రోటోకాల్ పరంగా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ నెల 25న మధ్యాహ్నం ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్ చేరుకొని, మధ్యాహ్నం 2.00 గంటలకు కలెక్టరేట్ చేరుకుంటారని, గంటపాటు జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ అవుతారని, మ. 3.00 గంటల నుండి ప్రసిద్ధ కవులు, కళాకారులు, రాష్ట్ర, కేంద్ర అవార్డు గ్రహీతలతో ఇంటరాక్ట్ అవుతారని, సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతారని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించి ఇక చక్కటి పిపిటి రూపకల్పన చేయాలని, ఇందుకు సంబంధించి బుధవారం మధ్యాహ్నం లోగా తమ తమ శాఖలకు సంబంధించి స్లైడ్స్ పంపాలన్నారు. అధికారులు తమ శాఖల కార్యకలాపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శాఖలకు సంబంధించి స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు, కాన్వాయ్ లో అంబులెన్స్ ప్రోటోకాల్ తో ఉండాలని, జిల్లా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం చేసిన

## జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 22**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి నిరుపేద కుటుంబానికి సంబంధించిన బత్తుల సంపత్ భార్య భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దహన సంస్కారాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు ఆర్థిక సహాయం అందిస్తూ కాంగ్రెస్ గవర్నమెంట్ నుంచి వచ్చే పథకాలను మన మానుకోట అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్  దృష్టికి తీసుకువెళ్లి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు  ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రసూల్, సీనియర్ నాయకులు ఏదుల ఆదినారాయణ, టౌన్ కార్యదర్శి సుర శ్రీను, బత్తుల వెంకన్న నాగేల్లి వెంకన్న, నాగేల్లి వీరస్వామి, నీలం వినయ్, కారు కరుణాకర్ , జామండ్ల శేఖర్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గ్రానైట్.స్లాబ్.ఫ్యాక్టరీఓనర్స్.అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### గ్రానైట్ పరిశ్రమ ను ఆదుకుంటాం

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 21**

ఖమ్మం జిల్లాలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను.వేలాదిమందికి ఉపాధిని అందించే గ్రానైట్ పరిశ్రమను ఆదుకుంటామని అందుకు ప్రభుత్వం నుంచి అందవలసిన రాయితీలను సబ్సిడీలను అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. అక్టోబర్ 20 ఆదివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు తొలుత గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాడిపండ్ల యుగంధర్ ప్రధాన కార్యదర్శి కమర్తపు గోపాల్ రావు కోశాధికారి మారం రెడ్డి పరమేశ్వర్ రెడ్డి తోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల మాట్లాడుతూ గ్రానైట్ క్వారీల లీజుల విషయంలో అనుమతులు సరళీకృతం చేసేందుకు, పెండింగ్ లో ఉన్న సబ్సిడీ రాయల్టీలో 40% సబ్సిడీ ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు, విత్తన గిడ్డంగులు కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సాదు రమేష్ రెడ్డి,  తుంబురు దయాకర్ రెడ్డి, పార నాగేశ్వరరావు ,దొడ్డ రాకేష్ ,రఘురాం రెడ్డి ,చంద్రహాస్ రెడ్డి, కళ్యాణ్ కుమార్ ,సురేష్ శివారెడ్డి, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి శివశంకర్ రెడ్డి మధుసూదరెడ్డి, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, సురేష్ ,స్వామి, వెంకటేష్, రాము ,సాగర్ తదితరులు పాల్గొన్నారు





# దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్ల జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

ప్రజలు సురక్షిత, ఆనంద దీపావళి
జరుపుకునేలాపటిష్టచర్యలుచేట్ట
స్థానిక సంస్థల అదనపు
కలెక్టర్ డా. పి. శ్రీజ

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 22**





దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 31న జరుపుకునే దీపావళీ పండుగకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, రెవిన్యూ, పంచాయతీ తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్థానిక ఎస్ఆర్%ఆ%బిజీఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. షాపుల ఏర్పాటు అనుమతుల మంజూరు లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మునిసిపల్, గ్రామ పంచాయతీ అనుమతులు ఉండాలన్నారు. షాపులు ప్రేలుడు రహిత సామాగ్రితో తయారయి ఉండాలన్నారు. షాపు షాపుకు కనీసం 3 మీటర్ల దూరం పాటించాలన్నారు. ఎదురెదురుగా షాపుల ఏర్పాటువుండరాదన్నారు. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించి ఉండకుండా చూడాలన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. మైదానంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఇసుక, వాటర్ ట్యా%శీ%కర్లు, ఫైర్ ఇంజన్ల ను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ పనుల్లో లూజ్ వైర్లు, అతుకుల వైర్లు లేకుండా చూడాలని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం లతో వైద్య శిబిరం ఏర్పాటుచేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని, దీపావళి పండుగ రోజు, స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ప్రమాదాలు, ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెం. 1077 కు కాల్ చేస్తే, అధికారులు స్పందించి, వెంటనే చర్యలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఎస్బి ఏసీపీ సాంబరాజు, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఎస్ఆర్%ఆ% బిజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జకీరుల్లా, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వి. సుబ్బారావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీఉల్లా, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు సంపత్ కుమార్, వేణు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ క్రాస్ రోడ్ లెప్రసీ కాలనీకి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుచేయాలి

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 22**



పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఏదులపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్.స్థానిక వరంగల్ క్రాస్ రోడ్ అవేర్ కాలనీ(లేప్రసీ కాలనీ) వలన వారికి ఫంక్షన్ లో చేసుకోవాలంటే వారికి ఎవరు సహకరించరు గనుక వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి చేయూతనిచ్చి సహాయం చేయాలని కోరుకుంటూ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు మీటింగ్నిర్వహించుకోవాలన్న,వివాహ శుభ కార్యక్రమాలు జరుపుకోవాలన్న ఒక చిన్న కమ్యూనిటీ హాల్ లేక వారు పడుతున్న ఇబ్బందులను పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ దృష్టి కి తేగా వెంటనే స్పందించిగతకొన్నిసంవత్సరాలుగా కాలనీ వాసుల చిరకాల కోరిక అయిన కమ్యూనిటీ హాల్ విషయమై రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి శ్రీ తుంబూరు.దయాకర్ రెడ్డి కి సమస్యను వివరించిన సురేష్ నాయక్.ఇట్టి అవేర్ కాలనీ వాసుల కోరికను తొందర్లోనే నెరవేరుస్థనని హామి ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయమై తుంబూరు.దయాకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేసిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్.వారి తో పాటు కల్లెం.శేష్ రెడ్డి, పవన్,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ హాస్టళ్ల కు అధ్యులు: ఎస్ ఆర్ శంకరన్ ఐ.ఏ.ఎస్

**అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, స్వేరోస్ ఇంటర్నేషనల్ వికారాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్..**

**పరిగి ( తెలంగాణ సమాజం ప్రతినిధి ) అక్టోబర్ 23**



ఈ దేశంలో అన్ని వర్గాల అభిహృది విద్యా ద్వారా సాధ్యమని ,ఈ సమాజాన్ని మార్చాలని అందుకోసం మహనీయుల స్ఫూర్తి తో నడిచిన గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ప్రజా అధికారి ఎస్.ఆర్ శంకరన్ ఐ.ఏ.ఎస్ గారి జయంతి.ఎక్కడో తమిళనాడు రాష్ట్రంలో 1934,అక్టోబర్ 22న జన్మించి , ఐఏఎస్, ర్యాంక్ సాధించి ఉద్యోగరీత్యా ఆంధ్రప్రదేశ్ కు బదిలీ అయిన నెల్లూరు జిల్లా కలెక్టర్ గా,సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉండి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం లో 1967 లో జరిగిన హరిజన్ కాన్ఫరెన్స్ లోప్రస్తావిచిన కొన్ని హక్కులతో ప్రజల వద్దకు పాలన అంటే ఎలా ఉంటుందో ? ఆచరణలో చూపించి పేద ప్రజల అభివృద్ధికి చదువు ఎంత అవసరమో ? తెలియచేసి చైతన్యం ఏర్పరిచిన గొప్ప అధికారి.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోసాంఘిక సంక్షేమ కార్యదర్శి ఉండి 1976-77 లో జి. ఓ నంబర్ 136 తోటి ఈ దేశంలో అన్ని వర్గాలు అభిహృది చెందినపుడే ఈ దేశం అభ్రుద్ధి చెందుతుందని , తద్వారా రాష్ట్రం అభిహృది చెందుతుందని గ్రహించి ఈ దేశంలో అంటరాని తనం రూపు మపాలని,గుడికి,బడికి దూరంగా ఉన్నా సామజిక వర్గాల కోసం,ఎస్సీ, ఎస్టీ, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల ను ఏర్పాటు చేయడంలో మరియు, కొంత కాలం త్రిపురా రాష్ట్రానికి చీఫ్ సెక్రటరీ పనిచేసి న ఒక్క గొప్ప దార్శనికుడు ఎస్ ఆర్ శంకరన్ గారు.ఎన్నో రీవార్డ్లను,అవార్డులను, తిరస్కరించిన గొప్ప ఆఫీసర్ ఎస్.ఆర్ ..శంకరన్ గారు.చివరికి తను రిటైడ్ అయిన తరువాత వచ్చే పెన్షన్ కూడా పారిశుద్ధ్య కార్మికులకు అంకితం చేసిన గొప్ప మానవతావాది.ఆ మహానుభావుడు ఎస్.ఆర్.శంకరన్ ఐ.ఏ.ఎస్ గారి యొక్క జన్మదిన సందర్బంగా అతని స్ఫూర్తితోఅక్షరమే ఆయుధం,చదువే మార్గం అనే నినాధాలతో 2012 అక్టోబర్ 22న డా,ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ స్వేరో ఐపీఎస్ గారు స్వేరోస్ నెట్వర్క్ (స్టేట్ వెల్ఫేర్ ఏరోస్) అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించడం జరిగింది.2012 నుండి నేటివరకు స్వేరోస్ కుల,మత,ప్రాంతాలతో అతీతంగా ఈ దేశంలో నేటికీ ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా వెనకబడిన పేద ప్రజల అభివృద్ధి కేవలం విద్యతోనే సాధ్యమని నమ్మి అక్షరాన్ని ఆయుధంగా మార్చి,చదువే జ్ఞాన మార్గంగా చూపి లక్షలాది మందికి పేదరికం నుండి విముక్తి చేసి ఎందరినో గొప్పవారిగా తీర్చిదిద్దిన సందర్భంగా స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. అదేవిధంగా మహనీయులు కలలు గానటువంటి సమ సమాజ మార్పు కోసం కులాలకు మతాలకు అతీతంగా అందరూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటుపడాలని అందుకోసం ఎస్ఆర్ శంకరన్ ను ఆదర్శంగా తీసుకొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ,ఎస్టీల, బిసి మైనార్టీల, వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం , వారి రక్షణ కోసం చట్టాలు ఏర్పాటు చేయాలని తద్వారా అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది కాబట్టి ఆ విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ కోరడం జరిగింది.

# 29న వనపర్తిలో రైతులతో భారీ ప్రదర్శన: సింగిరెడ్డి

**వనపర్తి,అక్టోబర్22(తెలంగాణ సమాజం):**

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయకుండా రైతులను అరిగోస పెడుతుందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వనపర్తిలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, బాధ్యతగల ప్రతిపక్షంగా రైతుల పక్షాన పోరాడాలని బీఆర్ఎస్కు శ్రేణులకు పిలుపు నిచ్చారు. వనపర్తిలోఈ నెల 29న వేలాది మంది రైతులతో భారీ నిరసన సదస్సు చేపడుతు న్నామని, దీనికి హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ రైతు సదస్సులో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు రూ.2500, యువతులకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, 4వేల ఆసరా ఫించన్లు, నిరుద్యోగ భృతి, కె.సి.ఆర్ కిట్టు, తదితర హామీలు ఇవ్వకుండా మోసం చేసిన ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించి అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చేయాలని పిలుపునిచ్చారు.

# ఏ ఒక్క మత ఘర్షణలు కాకుండా స్టేట్ గాని సెంట్రల్ ప్రభుత్వాలు చూసుకోవాలి

**హైదరాబాద్ ( తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 23**



మన సెక్యులర్ భారతదేశంలో హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా మన దేవుళ్ళని ధ్వంసం చేసిన వాళ్లకి కఠినంగా శిక్షించి మరోసారి చేయకుండా తగిన న్యాయం చేయాలని ఇప్పుడున్న ప్రభుత్వాలని కోరుకుంటున్నాము ఏ మనుషులు అయితే మన విగ్రహాలని ధ్వంసం చేశారు గుళ్లను ధ్వంసం చేయాలని పట్టుబడారో వాళ్ళ మీద కఠినంగా శిక్షలు అమలు చేయాలి మరోసారి చేయకుండా చూడాలి స్టేట్ పార్టీలు గాని సెంట్రల్ పార్టీలు తగిన చర్యలు తీసుకోవాలి మత ఘర్షన కాకుండా అల్లర్లు కాకుండా చూసుకోవాలి జై తెలంగాణ జైహింద్ ఇట్లు మీ రమేష్ బహుజన సుప్రీంకోర్టు అద్వకేట్

# ఇక సర్టిఫికెట్లు అన్నీ ఆన్‌లైన్‌లోనే

## వాట్సాప్ ద్వారానే పొందేలా చర్యలు

## మెటాతో లోకేశ్ ఒప్పందంతో కీలక అడుగు





**న్యూఢిల్లీ,అక్టోబర్22 (తెలంగాణ సమాజం):**

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏడాది క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఎ÷-లాట్‌ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది ఏపీ ప్రభుత్వం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మెటా ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు అంగీకరించింది.మెటా ప్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నరెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని సిటిజెన్ సర్వీసెస్ ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్‌పథ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ చేసుకున్నారు. మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేష్ అభివర్ణించారు. యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని హామీ ఇచ్చానని చెప్పారు. తాను మాట ఇచ్చినట్టే ఈరోజు మెటాతో ఒప్పందం ద్వారా వాట్సాప్‌లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా మెటాతో ఒప్పందం చేసుకున్నామని... రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, త్వరగా పొందేలా ఏర్పాట్లు చేస్తామని ఐటీ మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని సంధ్యా దేవనాథన్, వైస్ ప్రెసిడెంట్, మెటా ఇండియా ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, తమ డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. హెచ్‌పీఎల్ విస్తరణ, ఫాక్స్ కాన్, టీసీఎల్ వంటి గేమ్ ఛేంజర్ కంపెనీలను ఏపీకి రప్పించిన లోకేష్, మెటాతో ఒప్పందంతో తానేంటో, తన పనితీరు ఏ రేంజులో ఉంటుందో చెప్పకనే చెప్పారు. సీఎం చంద్రబాబు ఈ గవర్నెన్స్ ఆలోచనలను అమలు చేయడంలో లోకేష్ జెట్ స్పీడుతో పనిచేస్తున్నారు. ఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గ్, డైరెక్టర్ పబ్లిక్ పాలసీ నటాషా, ప్రభుత్వం తరపున ఐఏఎస్ అధికారులు యువరాజ్, ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ పాల్గొన్నారు. క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూల్లో నిరీక్షణ తప్పదు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సాప్‌లో ఒక టెక్ట్స్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే..వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# ప్రభుత్వాలు మారిన మారని విద్యార్థుల తలరాతలు మారలేదు

**ఆందోళనతో దద్దరిల్లిన కలెక్టరేట్ ౹ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్.**

**నల్లగొండ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 22.**





ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థుల జీవితాలు మార్చే విద్య కోసం నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ వాపోయారు.సోమవారంపెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ముట్టడి చేశారు.అనంతరం పోలీసు వారు బీసీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మారట్లేదని విద్యార్థి బాధలు తీరట్లేదు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ లని స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ ఈ బీసీ మైనారిటీ విద్యార్థుల గత రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు 3 వేల కోట్లు వెంటనే చెల్లించాలన్నారు.ఇంజనీరింగ్ పి.జి. డిగ్రీ-ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బిసి ఈ బీసీ విద్యార్థులు పూర్తి ఫీజులు మంజూరు చేయాలన్నారు.ఈ పథకం 2008 పెట్టినట్లుగా యదాతథంగా అమలు చేసి కాలేజి ద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ను ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలన్నారు.ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ రేటు రూ.1800 నుండి రూ.15 వేలకు పెంచాలన్నారు.మొత్తం ప్రభుత్వమే మంజూరు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1500 నుండి 3 వేలకు పాఠశాల ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1100 నుంచి 2 వేలకు పెంచాలన్నారు.బి.సిలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి గురుకుల పాఠశాలలు మంజూరుకు ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి బి.సిలకు 33 గురుకుల పాఠశాలలు15 బి.సి గురుకుల డిగ్రీ కాలేజిలు మంజూరు చేయడం జరిగిందన్నారు.బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణన్న నాయకత్వంలో 120 బి.సి గురుకుల పాటశాలలు 50 డిగ్రీ కాలేజిలు మంజూరు కోసం పోరాటం చేస్తామన్నారు.పూర్తి డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం అని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు 300 కాలేజీ హాస్టళ్ళు కొత్తగా ప్రారంభించాలని దరఖాస్తు చేసిన విదేశీ విద్యార్థులందరికి 20 లక్షల పై నిధులు మంజూరు చేయాలన్నారు.బి.సి.కాలేజి హాస్టళ్లకు గురుకుల పాటశాలలకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు.లేనియెడల బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు పోలగోని వెంకటేష్ గౌడ్ కర్నాటి యాదగిరి జక్క నాగేశ్వరరావు పొగాకు రవికుమార్ బచ్చనబోయిన సాయికుమార్ చింతల విజయకుమార్ బచ్చనబోయిన రాజు యాదవ్ తరుణ్ కుమార్ యాదవ్ మహేష్ మణికంఠ స్వామి శ్రీకాంత్ మహేందర్ అని కుమార్ ఫణి కుమార్ గణేష్ పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హింసను ప్రేరేపించేలా సిఎం రేవంత్ మాటలు

## బంజారాహిల్స్ స్టేషన్‌లో ఎర్రోళ్ల ఫిర్యాదు

**హైదరాబాద,అక్టోబర్22 (తెలంగాణ సమాజం):**

కేటీఆర్, హరీశ్‌రావును బుల్డోజర్లతో తొక్కిస్తానని సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు పాల్పడటంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి బెదిరింపులతో తమ నాయకుల భద్రతపై తమకు ఆందోళన కలుగుతున్నదని పేర్కొన్నారు. హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసిన అనంతరంఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. పాలన చేతకాక అసహనంతో అశాంతి లేపే కుట్రకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. రేవంత్ వాడుతున్న ఆటవిక భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందని అన్నారు. వీపు చింతపండు చేస్తా.. బుల్డోజర్లు ఎక్కించి తొక్కుతా అని మా నేతలు కేటీఆర్, హరీశ్ రావులను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. రేవంత్ బండ బూతులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పోస్టు పెడితేనే మా సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదుచేస్తున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. తొక్కుతా చంపుతా అంటూ సీఎం స్థాయిలో బజారు భాష మాట్లాడం వల్ల కింది స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను హింస చేయడానికి ప్రేరేపిస్తున్నారని అన్నారు. సీఎం భాష వల్లే మా నేతలపై దాడులు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఖమ్మంలో హరీశ్ రావుపై, ముషీరాబాద్ లో కేటీఆర్ పై, కొండాపూర్ లో కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడులు రేవంత్ చేయించిన దాడులే అని తెలిపారు. రేవంత్ తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే భాద్యత వహించాలని హెచ్చరించారు.

# ఇసుకలో దళారీ రాజ్యం

నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం

అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు

రీచ్ నుంచి నగరానికి చేరే వరకు

తడిసి మోపెడు

కరీంనగర్,అక్టోబర్22

(తెలంగాణ సమాజం):

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా...తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మనే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మామూలుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేసే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

# శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

## బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్22(తెలంగాణ సమాజం):

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్ధవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

## ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు

## కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం

రాజంపేట,అక్టోబర్22

(తెలంగాణ సమాజం):

యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాథస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

# ఒంటిమీద బట్టలు వేసుకుని మాట్లాడండి

## మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌కు వర్మ హెచ్చరిక

కాకినాడ,అక్టోబర్22(తెలంగాణ సమాజం):

వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలపై పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాధవ్‌కి డ్రాయర్, బనియన్ పార్సిల్ పంపిస్తున్నానని ఎద్దేవా చేశారు. ముందు ఒంటిమీద బట్టలు వేసుకుని గోరంట్ల మాధవ్ మాట్లాడితే బాగుంటుందని సెటైర్లు గుప్పించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని విమర్శించే హక్కు, స్థాయి మాధవ్‌కు లేదని ధ్వజమెత్తారు. అదనంగా వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలం తీసుకున్న వ్యక్తి జగన్ అని చెప్పారు. సూపర్ సిక్స్‌పై విమర్శలు చేస్తున్న మాధవ్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని వర్మ వార్నింగ్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌ను గ్రాండ్‌గా అమలు చేస్తుందని అన్నారు. అరగంట సమయం తీసుకునే వైసీపీ నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను విమర్శించే స్థాయి లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తాటతీస్తామని వర్మ తీవ్రంగా హెచ్చరించారు.

# డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్

నాటు ఐటి..నేడు డ్రోన్‌తో

భవిష్యత్ కార్యక్రమాలు

అభివృద్దిలో దీని

పాత్ర అత్యంత ప్రాధాన్యం

డ్రోన్లతో శాంతిభద్రతలను

కూడా కాపాడవచ్చు

డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా


అమరావతి డ్రోన్

సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి,అక్టోబర్ 22

(తెలంగాణ సమాజం):

డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాంఅని చంద్రబాబు తెలిపారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలీసీ తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సిటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్మర్మెషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమమంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహరం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్దాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా



తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించ నుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది. ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పౌర విమానయాన శాఖ, డీఎఫ్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈజ్‌ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

# ఎపిని అంధకారంలోకి నెట్టేశారు

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

కడప,అక్టోబర్22(తెలంగాణ సమాజం):

ఏపీని మాజీ సీఎం జగన్ అంధకారంలో నెట్టివేశారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలో వీధిలైట్లు వెలగడం లేదని చెప్పారు.. ఈ విషయంపై పులివెందుల మున్సిపాలిటీ, విద్యుత్ అధికారులతో చర్చించారు. జగన్ ప్రభుత్వంలో రూ.27 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకు పోవడం వల్లే నేడు పులివెందుల అంధకారంలో ఉందని చెప్పారు. పులివెందులను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని చెప్పిన జగన్ రెడ్డి అధ్వానంగా తయారుచేశారని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. అభివృద్ధి ఫేరుతో కోట్లు ఖర్చు చేశారని ధ్వజమెత్తారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని అంధకారంలోకి నెట్టేశారని అన్నారు. నేడు రూ.27 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. లైట్లు వెలగకపోవడం వల్ల కూటమి ప్రభుత్వం లైట్లు ఆపివేసిందని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. వారం రోజుల లోపుల లైట్లు వెలిగించాలనివిద్యుత్ అధికారులను ఆదేశించారు. లేనిపక్షంలో కూటమి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వద్ద ఆందోళన చేపడతామని రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

# జగన్ హయాంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం

## మండిపడ్డ హోంమంత్రి అనిత

అమరావతి,అక్టోబర్22(తెలంగాణ సమాజం):

వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వైసీపీ నాయకులకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని.. ప్రజలకే తాము జవాబు దారితనంగా ఉంటామని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఏపీలో ఎక్కడ కూడా సీ.సీ కెమెరాలు పని చేయడం లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు..మంగళవారం టీడీపీ కార్యాయలంలో హోం మంత్రి వంగలపూడి అనిత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థను గాడిలో పెట్టడానికి వందల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గంజాయి పండించి వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని విమర్శలు చేశారు. ఐదేళ్లలో జరిగిన దాడులు, అత్యాచారాలు, హత్యలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా అని ప్రశ్నించారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినా నిందితులు దొరికేవారు కాదని అన్నారు. ఇప్పుడు ఘటన జరిగిన 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నామని తెలిపారు. గతంలో మహిళాపై అఘాయిత్యాలు జరిగితే జగన్ ఎందుకు పరామర్శించలేదని హోం మంత్రి వంగలపూడి అనిత అడిగారు.



## పొట్టేల్ ప్రమోషన్లలో

# అనన్య నాగళ్ల

## ఓ మంచి చిత్రం..ఆదరించడని వినతి

అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. కమిట్‌మెంట్‌ను ఎదుర్కొన్నారా?అన్న సామాజిక మాధ్యమాల వేదికగానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లాడారు. ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపించింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది' అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టేల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. 'ఇంత గొప్ప సినిమాలో మా అమ్మాయి నటించింద'ని మా అమ్మ అందరితో చెబుతారని చాలా ఆనందించాను. అలాంటప్పుడు ఈ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు. ఇప్పుడు నేను సక్సెస్ అయినా.. కమిట్‌మెంట్‌కు అంగీకరించాను కాబట్టి సక్సెస్ అయ్యానని అందరూ అనుకుంటారు. ఇప్పుడు మళ్లీ బంధువులందరూ ఇదే విషయం మా అమ్మను అడుగుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండని పేర్కొన్నారు.


# రంగస్థలం తరవాత అంతటి సినిమా

## పొట్టేల్ మేవీపై దర్శకుడు

## సందీప్ వంగా



రంగస్థలం చిత్రం తరవాత అంత మంచి కథతో వస్తున్న చిత్రం పొట్టేల్ అని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా అన్నారు. యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో సాహిత్ మోత్కూరి రూపొందించిన సినిమా 'పొట్టేల్' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం నిర్వహించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న కథను తెరకెక్కిస్తున్నానంటూ సాహిత్ ఓ రోజు నాకు చెప్పాడు. అది వినగానే 'ఇది చిన్న కథ కాదు పెద్దది' అని అనిపించింది. సినిమా చూశా. నాకు నచ్చింది. ఇలా ఉంటుందని నేను ఊహించలేదు. అందరూ చక్కగా నటించారు. మీకూ నచ్చుతుందని భావిస్తున్నా. ఇటీవల యంగ్ డైరెక్టర్లు ఎవరూ ఇలా పూర్తిస్థాయి గ్రామీణ నేపథ్యంతో సినిమా చేయలేదనుకుంటున్నా. ఆ బ్యాక్‌డ్రాప్‌లో 'రంగస్థలం' తర్వాత నేను చూసిన సినిమా ఇదే. చిన్న సినిమాని ప్రోత్సహించండి అని సందీప్ రెడ్డి ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.ఇందులో నటించిన వారంతా గర్వపడే చిత్రమిది. మేమంతా కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చాం. గొప్ప సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించినందుకు నాకంటే ఎక్కువగా మా అమ్మ గర్వంగా ఫీలవుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండి అని నటి అనన్య నాగళ్ల పేర్కొన్నారు. తన కుమార్తెను చదివించాలనుకునే ఒక గొర్రెల కాపరి కథ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ఫస్ట్ కథ విన్నా.. ఓ చిన్న కథ చేసుకున్నానని చెప్పిండు. కథ విన్న తర్వాత తెలిసింది చిన్న కథ కాదు.. పెద్దది.. సినిమా చూశాచాలా బాగా నచ్చింది. రెండు పాటలు చాలా బాగా నచ్చాయి. ట్రైలర్ కూడా బాగుంది. అజయ్ మాత్రం భయపెట్టించి వదిలి పెట్టారు. నేను సినిమా చూసిన అని చెప్పట్లేదు. ఇంత బాగా చేస్తారని నేను ఊహించలేదు. ఎందుకంటే చిన్న సినిమా అన్నడు.. నాకు పెద్ద బడ్జెట్ కనిపించింది. ఎట్ల తీస్తడో అనుకున్న. అతన్ని నమ్మిన నిర్మాత సేఫ్ అని.. పెద్ద మనసుతో చేసిన చూసిన సినిమా ఇది. చూసిన అని డబ్బా కొట్టడం కాదు.. అందరికీ బాగా నచ్చుతుంది. ఇప్పుడున్న యువ దర్శకుల్లో ఇలా గ్రామానికి వెళ్లి సినిమా తీయడం ఈ మధ్య కాలంలో నేను చూడలేదు. అక్టోబర్ 25న మీ ముందుకొస్తుంది.. అందరూ చిన్న సినిమాను ప్రోత్సహించండని విజ్ఞప్తి చేశాడు. ఈ మూవీలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిధి క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




## 31న వస్తున్న కిరణ్ అబ్బవరం

# క... మూవీ

కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తోపాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెళిశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యా?మ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు. ఈ విషయంపై వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. 'సాధారణంగా నటీనటులు 10 గంటలు పని చేయగలరు. కానీ, దుల్కర్ ఒక్కోరోజు 15 గంటల దాకా వర్క్ చేశారు. ఆయన బాధ చూసి మేము ఇబ్బంది పెడుతున్నామేమో అనిపించింది. షూటింగ్ కంటే ఆరోగ్యం ముఖ్యమని ఎన్నోసార్లు చెప్పాం. అయినా వినలేదు. సినిమాపై దుల్కర్‌కు ఉన్న అంకితభావం అలాంటిది. మేమంతా ఒకే కుటుంబంలా ఉంటాం' అని వివరించారు. 'లక్కీభాస్కర్' విషయానికొస్తే.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో డ్రామా థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. దుల్కర్ టైటిల్ రోల్‌లో కనిపించనుండగా.. మీనాక్షి చౌదరి , అయేషా ఖాన్ కీలకపాత్రల్లో నటించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ఈ చిత్రం విడుదల కానుంది. దీని గురించి నిర్మాత మాట్లాడుతూ.. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

